సూర్య
18వ వసంతంలోకి...
www.suryaa.com
గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 03
ఆదిలాబాద్ సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్



### ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను

# పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**నిర్మల్ ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్**

ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓపెన్ పదవ తరగతి, ఇంటర్







పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓపెన్ పదవ తరగతి పరీక్షలు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఓపెన్ పదవ తరగతికి 697 మంది, ఓపెన్ ఇంటర్‌కు 511 మంది విద్యార్థులు హాజరవనున్నారని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు అయిదు నిమిషాల ఆలస్యానికి అనుమతించాలన్నారు. అయితే సిబ్బంది, విద్యార్థులకు మొబైల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా సమయంలో భద్రతా ఏర్పాట్లు ఖచ్చితంగా ఉండాలన్నారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరా నిరవధికంగా ఉండేలా చూడాలని, పరీక్షల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. బెంచీలు, బల్లలు సరైనస్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, డిఈఓ పి. రామారావు, ఎసిజిఈ పరమేశ్వర్, డిఎంహెచ్ఓ రాజేందర్, సిడిపివో నాగమణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి

# సంక్షేమ ఫలాలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్ లతో కలిసి భూ భరతి చట్టం అమలు, సన్న బియ్యం పంపిణీ, నకిలీ విత్తనాల అక్రమ రవాణా నివారణ చర్యలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, అర్హులైన జాబితా రూపకల్పన, వేసవిలో త్రాగునీటి సరఫరా అంశాలపై పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలోని అంశాలు, హక్కులుపై అవగాహన కల్పించడంతో పాటు రైతులకు మేలు కలిగే విధంగా అప్పీలు చేసుకునే అవకాశం భూభారతిలో కల్పించడం జరిగిందని తెలిపారు. విరాసత్, పాలు పంపకాలు, కొనుగోలు పట్టా మార్పిడిలో సంబంధీకులకు నోటీసులు జారీ చేసే అవకాశాన్ని కల్పించడం ద్వారా పారదర్శకమైన పట్టా మార్పిడికి అవకాశం ఉంటుందని తెలిపారు. భూభారతి చట్టంపై ఈ నెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 314 పౌరసరఫరాల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటి వరకు 90 శాతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని, పూర్తి స్థాయిలో చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో 80 శాతం పత్తి సాగు జరుగుతున్నందున నకిలీ విత్తనాల అక్రమ రవాణా జరగకుండా, నకిలీ విత్తనాలు విక్రయించకుండా విస్తృతస్థాయిలో తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నకిలీ విత్తనాల అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎస్. ఐ., వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా నకిలీ విత్తనాల రవాణా జరగకుండా, నకిలీ విత్తన వినియోగం వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పైలట్ గ్రామాలలో ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేస్తున్నామని, విడతల వారీగా బిల్లుల చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. పైలట్ గ్రామాలే కాకుండా మండలంలోని మిగతా గ్రామాలలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల జాబితా రూపొందించేందుకు ఇందిరమ్మ కమిటీల సమన్వయంతో మండలంలోని గెజిటెడ్ స్థాయి అధికారులతో మరొకసారి ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి అర్హులైన వారి జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, పైప్ లైన్ల మరమ్మత్తులు చేపట్టి మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా శుద్ధమైన త్రాగునీటి సరఫరా జరుగుతుందని, పైప్ లైన్ల ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు, మంచినీటి బావుల త్రవ్వకాలకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ ఇంజనీర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రతిరోజు నీటి సరఫరా పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సమీక్షిస్తారని, వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్. పి. మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై పి. డి. యాక్టు నమోదు చేయడం జరుగుతుందని, అక్రమ రవాణా ప్రక్రియపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తన విక్రయ దారులు నిబంధనల ప్రకారం ప్రభుత్వంచే గుర్తించబడి రైతులకు అధిక దిగుబడి అందించే విత్తనాలను మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనాల నియంత్రణలో సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణం పై సివిల్ సప్లై అధికారుల దాడి



**లక్షెట్టిపేట,ఏప్రిల్ 16,సూర్య మేజర్ న్యూస్:**

రేషన్ బియ్యం అక్రమ నిల్వల సమాచారంతో సివిల్ సప్లై అధికారులు దాడులు చేశారు. బుధవారం కోర్టు ఏరియాలో 12 వ నెంబర్ చౌక ధరల దుకాణం షాపు లో సివిల్ సప్లై అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ భూమేష్ పంచనామా నిర్వహించగా దొడ్డ బియ్యం 12వ షాపులో 60 క్వింటాళ్ల 31 కిలోలకు బదులుగా 21 క్వింటాళ్ల 50 కిలోలు ఉన్నాయన్నారు. 38 క్వింటాళ్ల 20 కిలోలు తక్కువగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా సన్న బియ్యం 30 క్వింటాళ్లకు గాను 13 క్వింటాళ్ల 90 కిలోలు తక్కువగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. షాపు నిర్వాహకులు కే అనసూర్య పై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాడుల్లో సివిల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కాగా, గతం లోనే ఇదే చౌక ధరల దుకాణంపై 6ఏ కేసు నమోదు అయినప్పటికీ సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు తీసుకోకపోవడం వలననే రేషన్ షాప్ ను ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ రేషన్ షాప్ లైసెన్స్ ను రద్దు చేసి ఇతర అర్హులైన వారికి కేటాయించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.



### సోన్ చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన

# ఏఎంసీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి

**సోన్, ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న సోన్ వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను బుధవారం ఏఎంసీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ ద్వారా వసూలైన సెస్ మొత్తాలను పరిశీలించారు.చెక్ పోస్ట్ లో ఉన్న పలు రికాకార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లో ఎలాంటి అవకతవకలకు జరగకుండా చూడాలన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు.



సూర్య
www.suryaa.com
గురువారం 17 ఏప్రిల్ 2025

# ఒత్తిడి నియంత్రణలో క్రీడలు ఎంతో దోహదపడతాయి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

నిత్యం ఒత్తిడితో కూడుకున్న పోలీసు ఉద్యోగంలో ఒత్తిడిని నియంత్రించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆధునికరించిన బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ కోర్టులను జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, అదనపు ఎస్.పి. (అడ్మిన్) ప్రభాకర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం నిత్యం ఒత్తిడితో కూడుకున్నదని, ఈ ఒత్తిడి నుండి ఉపశమనం పొంది మరింత ఉత్సాహంగా పని చేసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. నిత్య జీవితంలో క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని, శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలగడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ప్రారంభించిన బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ కోర్టులను పోలీసు అధికారులు, ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఎ.ఎస్.పి. చిత్తరంజన్, సింగరేణి జిఎం విజయ్ భాస్కర్ రెడ్డి, ఆర్.ఐ.లు పెద్దన్న, అంజన్న, సి.ఐ.లు రవీందర్, శ్రీధర్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన సిఐ రమేష్

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా చలివేంద్రమును మంగళ వారం సీఐ రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఎంఇఓ జయరాజ్ ,నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఉమ మహేష్, మండల ఆటో యూనిన్ అధ్యక్షుడు షేక్ దస్తాగిరి,మున్నూరుకాపు మండల అధ్యక్షుడు బల్దరపు రాజయ్య,నాయకులు లోడెల్లి ప్రవీణ్,జగదీష్ తివారి,కొండు శంకర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం ద్వారా, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

**నస్పూర్, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్:**

మనం రోజు తీసుకునే, ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం ద్వారా, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, చిరుధాన్యాలతో ఆరోగ్యం అని, ఐ సి డి సి సూపర్వైజర్ కె చందన అన్నారు. బుధవారం నస్పూర్ ప్రాంతంలోని సుభాష్ నగర్ లో అంగన్వాడి కేంద్రంలో, ఏర్పాటు చేసిన పోషణ పక్వాడ కార్యక్రమంలో, పాల్గొన్నారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ, చిరుధాన్యాలతో చేసిన వంటలను ప్రదర్శించి, వాటిలోని పోషక విలువలను, ఆరోగ్యపరమైన ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ, ఆశా వర్కర్ వనిత, ఆర్ పి తిరుపతమ్మ, పిల్లల తల్లులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## పశువులకు టీకా,వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే హరీష్ బాబు.

**కాగజ్ నగర్, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం రాణి అనే ఆవుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా ఇచ్చి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ వలన గాలికుంటు వ్యాధి నుంచి పశువులను కాపాడుకోవచ్చని, పాడి రైతులు విరివిగా తమ పశువులకు టీకా వేయించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్ మాజోజు, డా.పరిమళ, డా.రాజ్ కుమార్, గోపాల మిత్ర రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ పన్ను ఆప్షన్ ఎంపిక కోసం దరఖాస్తులు

**రెబ్బెన, ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి ఉద్యోగులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను లెక్కించేందుకు ఆప్షన్ లను ఎంపిక చేసుకొని దరఖాస్తులను సంబంధిత గనులు, డిపార్ట్మెంట్ల వద్ద అందజేయలను అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆదాయపు పన్ను లెక్కించడానికి రెండు ఆప్షన్ లు ఉన్నాయని అన్నారు. మొదటిది ఆప్షన్ 1 పాత పన్ను పద్ధతి అన్ని మినహాయింపులతో కలిపి పన్ను రెట్ల ప్రకారం రెండవది ఆప్షన్ 2 కొత్త పన్ను విధానం కొన్ని మినహాయింపులు లేకుండా కొత్త పన్ను రేట్ల ప్రకారం. కాగా ఆప్షన్ ఎంపిక చేసుకొని ఉద్యోగులందరికీ ఆటోమేటిక్గా ఆప్షన్ 2 కొత్త పన్ను విధానం ప్రకారం ఆదాయపు పన్ను మినహాయించడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఉద్యోగులు ఆప్షన్ 1 ఎంపిక చేసుకోవడం ప్రయోజనం అనుకుంటే దరఖాస్తును సంబంధిత గనులు, డిపార్ట్మెంట్ల అధికారులకు అందజేయాలని ఆయన కోరారు.

## జిల్లాలో పలు రెస్టారెంట్లు, కన్ఫెక్షనరీ డ్రై ఫ్రూట్స్, మిఠాయి తయారీ

# కేంద్రాలపై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులు

నిర్మల్ ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.

జిల్లా కేంద్రంలోని పలు రెస్టారెంట్లు, తినుబండారాల తయారీ కేంద్రాలు, మిఠాయిల డ్రై ఫ్రూట్స్ దుకాణాలలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం బుధవారం ఆకస్మిక సోదాలు నిర్వహించింది. ఈ ఫుడ్ సేఫ్టీ సోదాల్లో భాగంగా పట్టణంలోని మయూరి హెూటల్, బంధన్ స్వీట్ షాప్, దత్తత్రేయనగర్ లోని డ్రై ఫ్రూట్ హౌస్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించిన రెస్టారెంట్లలో వంట గది, రిఫ్రిజిరేటర్ లు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం జరిగిందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. సుమారు పదివేల రూపాయల విలువ కలిగిన నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర, ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్, కాలం చెల్లిన సాస్, లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన పన్నీర్, పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించామన్నారు. పట్టణంలోని ఐఎఫ్ సి రెస్టారెంట్ నందు స్టోర్ రూమ్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో ఎలుకల






విసర్జితాలతో కూడిన సుమారు 5000 రూపాయల విలువగల ముడి సరుకులను గుర్తించి హెూటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆ వస్తువులను ధ్వంసం చేసి, ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 ను పాటించనందుకు నోటీసులను జారీ చేశామన్నారు. దత్తాత్రేయనగర్లో గల డ్రై ఫ్రూట్ హౌస్ లో తనిఖీ చేయగా నిర్వాహకులు ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అధిక మోతాదులో రంగులు కలిపినటువంటి ఆహార పదార్థాలను,లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీటు ఈట్ సేవరిస్ అయినటువంటి కార మురుకులు పచ్చి బటాని ఇతర అనుమానిత ఆహార పదార్థాల శాంపిల్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే విధంగా హానికర ఆహార పదార్థాలను విక్రయించవద్దని, నాణ్యతా ప్రమాణాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ ఆహార నాణ్యత తనిఖీల్లో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి ,స్వాతి, శ్రీషిక, జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# ఎదిరి చూపులు ఇంకెన్నాళ్ళు

## ...రేషన్ కార్డ్ లకోసం పడిగావులు.!

**భీమిని,సూర్య మేజర్ న్యూస్**

పేదలు,మధ్య తరగతి ప్రజలు రేషన్ కార్డ్ లకోసం పడిగావులు పడుతున్నా రు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి యాడాది దాటినా... కార్డులు మంజూరు కాకపోవటం పై ప్రజలు అసంతృప్తి లో ఉన్నారు, ప్రభుత్వం అందించే రేషన్ కార్డులతో అనేక ప్రయోజనాలుంటాయి. అయితే.. గత ప్రభుత్వం దాదాపు ఆరేళ్లుగా కొత్త రేషన్ కార్డులు (ఆహార భద్రత కార్డులు) జారీ చేయలేదు.చాలా మంది దరఖాస్తులు చేసినా, అవి ఆమోదానికి నోచుకోలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్డుల మంజూరులో భాగంగా మార్గదర్శకాల రూపకల్పన చే సింది అప్లికేషన్ డ్లు సైతం ప్రభుత్వం ప్రజల నుంచి తీ సు కొం ది.... దీనిపై కొత్త కార్డుల కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే రేషన్ కార్డులకోసం ఆరేళ్లుగా ఎదురుచూపులే..ప్రజలకు మిగులు తున్నాయి, ఆహార భద్రత కార్డులో ఉండే ప్రతి వ్యక్తికి ఆరు కేజీల చొప్పున బియ్యం పంపిణి జరుగుతుంది, మరో వైపు రేషన్ కార్డులు ప్రతి పథకానికి ప్రామాణికం కావడంతో ప్రతి నెలా దరఖాస్తులు చేసుకునే వారుంటున్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. కేవలం మార్పులకు మాత్రమే అవకాశం కల్పించింది. దీంతో




మండలంలో పెద్ద ఎత్తున దరఖాస్తులు పెండింగ్లో ఉన్న ట్లు సమాచారం, ఇంకా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాల లబ్ది పొందాలంటే రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ.10 లక్షలకు పెంచింది. ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, మహిళలకు ప్రతినెలా రూ.2500, యువ వికాసం వంటి పథకాలను అమలు చేయనుంది. ఆసరా పించన్లు అమలు చేయనుంది. ఈ పథకాల లబ్ది పొందాలంటే రేషన్ కార్డు అవసరం ఉంటుంది. లబ్దిదారుల ఎంపిక సులభతరం అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు రేషన్ కార్డు లేకపోవడంతో ఇన్నేళ్లు పథకాల లబ్ధికి ఇబ్బందులను ఎదుర్కొన్నామని, ఈ ప్రభుత్వమైనా కొత్త రేషన్ కార్డులు అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సంఘ పోరాట ఫలితమే వడదెబ్బతో చనిపోయిన కార్మికునికి నాలుగు లక్షల ఎక్స్ గ్రేషియా: ముంజం ఆనంద్‌కుమార్

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్:** కాగజ్ నగర్ మండలం రాస్పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ముంజం ఆనంద్ కుమార్ బుధవారం మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బతో చనిపోయిన వ్యవసాయ కార్మికులకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడదెబ్బతో చనిపోయిన కుటుంబాలకు 4 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి జీవో జారీ చేసిందని ఎక్స్గ్రేషియా 4 లక్షలు కాకుండా పదిలక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు కూలీల డబ్బులు ఇవ్వలేదని వెంటనే విడుదల చేసి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు విఫ్లమవుతున్నారని అదేవిధంగా ఫారెస్ట్ ఏరియాలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కనీసం భద్రత కూడా లేని పరిస్థితి ఉంది. ఇప్పటికీ మంచినీరు, టెంట్ ,మెడికల్ కిట్టు , గంపలు పారలు, సబ్బుళు ్ళ,అందించలేని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధికారుల వైఫల్యమే అని భావించవచ్చు అని అన్నారు. ఇకనైనా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల మార్కౌట్ వేగవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ ఏప్రిల్ 16, సూర్య మేజర్ న్యూస్.** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మార్కౌట్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ, వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై ఆమె సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల మార్కౌట్ వివరాలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై ఆమె మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొలి దశలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల మార్కౌట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇండ్ల మార్కౌట్ ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అర్హతలు, జిఓ కి సంబంధించిన వివరాలపై ఇందిరమ్మ ఇళ్ల కమిటీల సభ్యులకు అవగాహన కల్పించేందుకు మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీ స ు కో వా ల ని సూచించారు. త్రాగు నీటి సమస్యలు ఉన్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించాలని, బోరు బావులు, చేతిపంపులు చెడిపోతే వెంటనే మరమ్మత్తులు చేపట్టి త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అవసరమైన గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలన్నారు. భూగర్భజలాల లభ్యత తక్కువగా ఉన్న మండలాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ఉపాధి హామీ పనులు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకే నిర్వహించాలని, పనుల ప్రదేశాల్లో త్రాగునీరు,



టెంట్లు, ఓఆర్ఎస్ పొట్లాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లాలోని 117 ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధి హామీ నిధుల ద్వారా 228 మరుగుదొడ్లను మంజూరు చేశామని, వాటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మండల కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు అవసరమైతే తగిన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, జడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ సందీప్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

### సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పై అక్రమ కేసులపై నిరసిస్తూ

# అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన



**రామకృష్ణాపూర్,సూర్య మేజర్ న్యూస్.**

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీని ఎ - 1గా, రాహుల్ గాంధీని ఎ - 2గా ఈడి కేసు నమోదు చేయడం పూర్తిగా రాజకీయ కక్ష సాధింపుతో కూడిన పిరికిపంద చర్యగా భావిస్తూ ఖండిస్తున్నామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ ఆదేశానుసారం, టీపీసీసీ పిలుపు మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ కుటుంబం చరిష్మా ను కోల్పోయే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. గత పదేళ్లుగా ఇదే కేసు విచారణలో ఉంది, కానీ ఇందులో ఎటువంటి అవినీతి, అక్రమంగా సంపాదించిన సంపత్తి ఉందన్న నిబంధనలపై నిర్ధారణ లేదని ఇప్పటికే పలు న్యాయస్థానాలు స్పష్టం చేశాయని తెలిపారు. రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' ద్వారా ప్రజల్లో తిరిగి పాపులారిటీ తెచ్చుకోవడం వంటి అంశాలు కేంద్రానికి ఆందోళన కలిగిస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేతలను అసత్య ఆరోపణల ద్వారా నిందించటం ద్వారా వారి నైతిక బలాన్ని దెబ్బతీయాలని యత్నిస్తున్నారని తెలిపారు. ఈ డీ, సీ బి ఐ వంటి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలు తమ స్వతంత్రతను కోల్పోయి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ప్రతిపక్ష నాయకులపై దాడులు చేస్తూ, అధికారపక్ష దురాగతాలను పట్టించుకోకుండా ఉండటం వారి ద్వంద్వ వైఖరని స్పష్టం చేస్తున్నదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఈ విధమైన కక్ష సాధింపు చర్యలు నిలవవని, ఇవి మమ్మల్ని మరింత పోరాటానికి ప్రేరేపిస్తాయని, నిజాయితీతో కూడిన నాయకులను ఈ విధంగా టార్గెట్ చేయడం అంటే ప్రజల నమ్మకాన్ని కాలరాసే ప్రయత్నమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాన్ని బహిరంగంగా ప్రజల దృష్టికి తీసుకువస్తామనీ చట్టపరంగా, రాజకీయంగా దీనికి గట్టి ఎదురుదెబ్బ ఇస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ ఎంపీటీసీ పుల్లూరి కళ్యాణ్, మాజీ వార్డు సభ్యులు ఉప్పులపు సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్ , గాండ్ల సమ్మయ్య, బుడిగె శ్రీనివాస్, పలిగిరి కనకరాజు, బంగారు ప్రసాద్, ఎర్రబెల్లి రాజేష్, బింగి శివకిరణ్, రాజేశం, కుమార్ మహిళా నాయకురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను వీడి, ఆర్ ఎస్ పి సమక్షంలో బి.ఆర్.ఎస్. పార్టీలో చేరిన యువకులు.

**కాగజనగర్, సూర్య మేజర్ న్యూస్ :** సిర్పూర్ నియోజకవర్గము కాగజ్నగర్ మండలం లోని కడంబ గ్రామ పంచాయితీ కి చెందిన యువకులు డాక్టర్ ఆర్.ఎస్, ప్రవీణ్ కూమర్ ఆధ్వర్యంలో బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ లో చేరటం జరిగింది, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అవడం, 15 నెలల కాలం అంత అబద్ధపు హామీలతో కాలం గడిపేసిందని, పథకాలు, హామీలు, అన్ని ఉత్త మాటలని ఆర్ ఎస్ పి విమర్శచేసారు ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ పి తో పాటు, శ్యామ్ రావ్, మురళి పాల్గొన్నారు.



## మాదారంలో మంచినీటి సమస్య మళ్లీ మొదటికి..

**తాండూరు,ఏప్రిల్ 16 సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం టౌన్షిప్ నాలుగైదు నెలలుగా మంచినీటి సమస్యతో జనం ఇబ్బందులు పడుతున్నారు. కాగా బుధవారం రోజున మాదారం టౌన్షిప్ చెందిన మహిళలు గోలేటి టూ ఖైర్గూడ నాలుగు స్తంభాల చౌరాస్తా వద్ద ఖాళీ బిందలతో నిరసన వ్యక్తం చేశారు సింగరేణి అధికారుల నిర్లక్ష్యం, అధికార పార్టీ నేతల పట్టింపులేని తనం వల్ల సింగరేణి సరఫరా చేస్తున్న నీటి విషయంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది అన్నారు. మోటార్లు తరచూ కాలిపోతుండటంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో నిత్యం బోర్ పంపుల వద్ద జనం క్యూలు కడుతున్నారు. ఇప్పటికే నాలుగైదు సార్లు మోటార్లు కాలిపోయాయి. ఏనా నిర్లక్ష్యం అలాగే కొనసాగుతోంది. సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, అధికార పార్టీ నేతలు అటువైపుగా దృష్టి సారించడం లేదు.

### కొత్త మోటార్లు వచ్చినా ఫలితం సున్నా..

మాదారం టౌన్షిప్ నీటి సమస్య తలెత్తుతున్న నేపథ్యంలో అధికారులు కొత్త మోటార్లు తెప్పించారు. రూ. 23.70 లక్షలతో వీటిని తెప్పించారు. ఇంత వరకు బాగానే ఉంది. ఇక్కడ ఉన్న పంపులకు తెచ్చిన మోటార్లకు మధ్య కేసింగ్ తేడా రావడంతో అవి ఇక్కడ బిగించే పరిస్థితి లేకుండా పోయింది. మరి అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అన్ని లక్షలు పెట్టి మోటార్లు తీసుకువచ్చే సమయంలో కనీసం వాటి గురించి పట్టించుకోకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఎంపీడీవోకి వినతి

**జైపూర్ ఏప్రిల్ 16 (సూర్య)** ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై ఎంపిడిఓ కి బుధవారం వినతి పత్రం అందజేశారు. జైపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ గౌడ్ అని కలిసి ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎం.జి ఎన్ ఆర్. ఈ జిఎస్‌లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించడంతో పాటు ఎఫ్.టి.ఈ కన్వర్షన్, ఉద్యోగ భద్రత వంటి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. గతం నుండి పలు సమస్యల పట్ల వివిధ కార్యక్రమాలు చేపడుతూ సమస్యలను ఉన్నత అధికారులకు తెలియజేస్తున్నమని తెలిపారు. 20 సంవత్సరాలుగా2006 నుండిఎం.జి.ఎన్.ఆర్. ఈ.జీఎస్‌లో గ్రామస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నారని గత ప్రభుత్వాలు వారిని గుర్తించలేక పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షాన విధులు నిర్వహిస్తూనే దశాల వారిగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఉపాధి హామీ హక్కుదారులైన కూలీలకు రోజువారి వేతనం 400 రూపాయలు పెంచుతూ ఒక ఆర్థిక సంవత్సరంలో 150 రోజులు పని దినాలు కల్పించడం. ఫీల్డ్ అసిస్టెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పేస్కూల్,జనవరి మాసం నుండి మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలను, ఉపాధి హామీతో పనిచేయుచున్న మిగతా అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగానే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్టీఈలుగా కన్వర్ట్ చేసి కనీస వేతనం 25000 వేల రూపాయలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు ఇచ్చి విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అన్నారు. 4,779 సర్క్యులర్ రద్దు చేసి లిస్టు3 క్రింద తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.